తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం    సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
07 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :




# "తొలగిన అక్రమ ఆన్‌లైన్ డేటా కానీ అసలు సూత్రధారులు బయటికి వచ్చేనా?"

వార్తా లోపలి పేజీలో

# దేశ ఐక్యతను చాటిన వందేమాతరం గేయం

**అన్ని రాష్ట్రాల చరిత్ర, సంస్కృతులను వివరిస్తూ చిన్నారులు నృత్య కళా ప్రదర్శన**

**ఆకట్టుకున్న ఆపరేషన్ సింధూర్ నృత్య ప్రదర్శన**




**కోదాడ,( జనంసాక్షి):** వందే మాతరం 150 ఏళ్ల ఉత్సవాలను పురస్కరించుకుని కొమరబండ తేజ విద్యాలయ పాఠశాలలో ఆదివారం సాయంత్రం విద్యార్థుల చేత " భారతీయం" పేరున సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ ఛైర్మన్ యేర్నేని కుసుమ వెంకటరత్నం , రిటైర్డ్ ఐఏఎస్ డా.చక్రపాణి , వాడ్రేవు చినవీరభద్రుడు, పాఠశాల విద్యా సంయుక్త సంచాలకులు మారసాని సోమిరెడ్డి యన్. ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో జాతిని ఐక్యం చేసిన వందేమాతరం గేయం ప్రాధాన్యతను తెలియజేస్తూ "వందేమాతరం రచించి 150 ఏళ్లు" పూర్తయిన సందర్భంగా విద్యార్థులు అన్ని రాష్ట్రాలలోని చరిత్ర, సంస్కృతి, వారసత్వ అంశాలను వివరిస్తూ నృత్య కళలను ప్రదర్శించారు. వాడ్రేవు చినవీర భద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు స్వేచ్ఛగా విద్యను అభ్యసించినప్పుడు సృజనాత్మక పెరుగుతుందని , కోదాడ లాంటి పట్టణాల్లో ఇలాంటి సృజనాత్మక విద్యాలయాలు ఉండటం పిల్లల మరియు తల్లిదండ్రుల అదృష్టం అన్నారు. చక్రపాణి మాట్లా డుతూ తేజ విద్యాలయలో నిర్వహిస్తున్న వినూత్నమైన కార్యక్రమాలు కోదాడ పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టడం జరిగిందని తెలిపారు. ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా 37 అత్యుత్తమ పాఠశాలలను మేము గుర్తిస్తే అందులో ఒక పాఠశాలగా కోదాడ తేజ విద్యాలయ ఉండటం ఆనం దంగా ఉందని వివరించారు. కోదాడ మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు ఆశీస్సు లు తెలియజేశారు. విద్యార్థులు చివరలో చేసిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం ఆ హుతులను కట్టిపడేసింది. భారత జాతీయ ఐక్యతను చేర్చడం వలన ఈ కార్యక్రమం విజయవంతం కావడం జరిగిందని ప్రిన్సి పాల్ రమాసోమిరెడ్జి తెలిపారు. తేజ విద్యా లయ విద్యార్థులు భారతీయ కళలను , విజ్ఞానాన్ని, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రదర్శించడం ఒక వినూత్నమైన కార్యక్రమం గా నిలిచిపోతుందని పాఠశాల డైరెక్టర్ సోమిరెడ్డి తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వార్తా లోపలి పేజీలో

## శుభ్రతే ఆరోగ్యానికి పునాది

**మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు**



వార్తా లోపలి పేజీలో

## జనంసాక్షి వార్తకు స్పందన
# రంగంలోకి ప్రజా ప్రతినిధులు



దారి ఇలా.. వెళ్ళేది ఎలా..

- ○సొంత నియోజకవర్గంలోనే మంత్రి కోమటిరెడ్డికి రోడ్ల సెగ
- ○ఆర్అండ్‌బీ మంత్రి ఇలాకాలోనే మృత్యుకూపాల్లాంటి గుంతలు
- ○మాడుగులపల్లి 200 మీటర్ల దారిలో నరకప్రాయ ప్రయాణం
- ○పల్టీ కొట్టే ప్రమాదంలో వడ్ల ట్రాక్టర్లు ప్రాణాలు అరచేతిలో రైతులు
- ○పత్రికల్లో వార్తలు వచ్చినా కదలని యంత్రాంగంపై ప్రజల ఆగ్రహం

Proud Mandal of MADGULAPALLI

మాడుగులపల్లి Madugulapally

జనంసాక్షి
04 Apr 2026 - Page 1
https://epaper.janamsakshi.org/news/9907/69d0105b80610

**మాడుగులపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** మాడుగులపల్లి మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని, వడ్ల ట్రాక్టర్ల ప్రయాణం నరకప్రాయంగా మారిందంటూ జనంసాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి తక్షణ స్పందన వచ్చింది రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గంలోని ఈ సమస్యపై జనం సాక్షి ఆధారాలతో సహా గళమెత్తడంతో యంత్రాం గం కదిలింది పత్రికలో వచ్చిన వార్తతో స్పందించిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. మాడుగు లపల్లి సర్పంచ్ అరూరి నరేష్, వార్డ్ మెంబర్ సుధీర్ స్వయంగా రంగంలోకి దిగి, జేసీబీ సహాయంతో ఆ 200 మీటర్ల రోడ్డుపై ఉన్న అగాధాల్లాంటి గుంతలను పూడ్చివేయిస్తున్నారు ప్రస్తుతం వడ్ల సీజన్ కావడంతో మిగతా 2లో



- ○మాడుగులపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు ప్రారంభం
- ○సర్పంచ్ అరూరి నరేష్, వార్డ్ మెంబర్ సుధీర్ ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత
- ○హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, చెరువుపల్లి, దాచారం గ్రామస్తులు

### జనంసాక్షి వార్తకు స్పందన రంగంలోకి

# ప్రజా ప్రతినిధులు

రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా తాత్కాలికంగా మొరం పోయించి రోడ్డును చదును చేయిస్తున్నారు.

**రైతుల హర్షం జనం సాక్షి కి కృతజ్ఞతలు**

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను వెలుగులోకి తెచ్చి, అధికారుల్లో చలనం తెచ్చిన జనం సాక్షి పత్రికకు క్షేత్రస్థాయిలో స్పందించి పనులు చేపట్టిన సర్పంచ్ అరూరి నరేష్, వార్డ్ మెంబర్ సుధీర్‌లకు చెరువుపల్లి, దాచారం, నారాయణపురం, కన్నెకల్లు గ్రామస్తులు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ప్రస్తుతానికి తాత్కాలికంగా గుంతలు పూడ్చినప్పటికీ, వడ్ల సీజన్ ముగిసిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ 200 మీటర్ల రహదారికి శాశ్వత బి.టి. రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు పనుల పర్యవేక్షణలో సర్పంచ్, వార్డ్ మెంబర్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు ఏప్రిల్ నెలాఖరు వరకు చేయాలి: బిఆర్ఎస్ శ్రేణుల నిరసన రాస్తారోకో



**తుంగతుర్తి ఏప్రిల్ 6 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా సాగు నీరును ఏప్రిల్ నెల చివరి వారం వరకు విడుదల చేసి రైతులు వేసిన వరి పంటను కాపాడాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ పై నిరసన నిర్వహించి రాస్తారోకో చేశారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ సాగునీరు ఏప్రిల్ మూడవ తేదీ వరకే విడుదల చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు, ఇప్పటికే 20 శాతం వరి పంట పొట్ట దశకు చేరుకుందని ఈ నెలాఖరు వరకు నీటిని విడుదల చేస్తే రైతులు వేసిన వరి పంట చేతికి వస్తుందని అన్నారు, లేనియెడల రైతుల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈ విషయంపై ఇప్పటికే అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని విమర్శించారు, ఈ విషయంలో శాసనసభ్యులు స్పందించాలని డిమాండ్ చేశారు, నీటి విడుదల విషయంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి నీరు విడుదల అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు రైతాంగం సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన శాస్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, సర్పంచ్ లు మనోజ్ ఎల్లయ్య. కర్ణాకర్. మాజీ ఎంపీటీసీ నరేష్ నాయక్. మాజీ సర్పంచ్ విరోజీ నాయక్. తడకమళ్ళ రవి కుమార్.నాగమల్లు మహేందర్. భాస్కర్. సైదులు క్రాంతి. జాని. ధర్మానాయక. తునికిలక్ష్మి. బిక్షం. సూరయ్య. వీరన్న. సాయికిరణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనం కోసం సురక్షితమైన ఆహారం తీసుకోవాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆరోగ్య భద్రతా విభాగం సూర్యాపేట ఆధ్వర్యంలో వాక్ థాన్ ను జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు నందు ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ఆహార భద్రత, ఆరోగ్యమే మహాభాగ్యం వంటి నినాదాలతో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.ఆ సురక్షిత ఆహారం వల్ల ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడవ్వడం వల్ల జాగ్రత్తలు మరింత అవసరమని సూచించారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలను తీసుకోకుండా కొబ్బరి బొండాలను తీసుకోవాలని అన్నారు.పాకెట్ల ద్వారా లభించే ఆహారాలు, తినుబండరాలు తినేముందు గడువు తేదీని పరిశీలించాలని సూచించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.ప్రభాకర్ మాట్లాడుతూ పలు జాగ్రత్తలు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏదైనా ఆహార సంబంధిత ఫిర్యాదులు ఉంటే సమీప ఆరోగ్య అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి నర్సింహారావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ జి. చంద్రశేఖర్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నం రామకృష్ణా రెడ్డి, కార్యదర్శి పోల నర్సింహారావు, వి సంజీవ్ రెడ్డి, సత్తెయ్య, మత్స్యగిరి, మోతిలాల్, ఐజికె శర్మ, కృష్ణమూర్తి, ఉమేశ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, పారా మెడికల్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ బిజెపి పార్టీ తోటే సాధ్యం

### బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవిధర్ రావు



**తుంగతుర్తి ఏప్రిల్ 6 (జనం సాక్షి)**
వికసిత్ భారత్ బిజెపి పార్టీ తోటే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు అన్నారు, సోమవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఈ మేరకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ నిర్మాణానికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందన్నారు దేశ సేవలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తూ వికసిత్ భారత్ వైపు పయనిస్తూ ప్రపంచంలోనే భారతదేశానికి ఒక ప్రముఖ స్థానాన్ని కల్పించిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు బిజెపి పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా , ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య మాజీ సర్పంచులు అంబటి రమేష్, గడ్డనీ ఉప్పలయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఎలగందుల రామచంద్రు, పెండం యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి సంకృనాయక్, వెంకన్న,బండి నవీన్,సందీప్, శ్రీశైలం, సాయి కృష్ణ, రఫిక్, రవి , గణేష్, శ్యామ్, గుంజ విజయ్, మహేష్, లింగన్న, నరేందర్, వెంకన్న,సంజయ్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు ,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుయేలు సంస్థ సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

**కోదాడ టౌన్ ఏప్రిల్ 06( జనంసాక్షి );**
నియోజకవర్గంలోనే అతి పెద్ద క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని కోదాడ మున్సిపల్ ఛైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు.కోదాడలోని పురమ రంగారావు ఫంక్షన్ హాల్‌లో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు.ఈస్టర్ పండుగను పురస్కరించు కొని పెనుయేలు సంస్థ వారు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లను పెనుయేలు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరికీ ఈస్టర్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఎం. రాజేష్ వారిని ఘనంగా సన్మానించు కోవడం జరిగింది. ఈస్టర్ పండుగ యొక్క గొప్పతనాన్ని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ జె. సుదర్శనం, అధ్యక్షులు బిషప్ జె జె సామ్యూల్ సన్,కోదాడ పట్టణానికి చెందిన బిషప్ డా కె జోసెఫ్, బిషప్ సీ.హెచ్.లూకా కుమార్, బిషప్ జి.ఆర్. అబ్రహాం, ఎం.రాముజెకర్యా, జె. దానియేలు,పెనుయేలు సంస్థలోని పాస్టర్లు, క్రైస్తవులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరకొండ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ నక్క వెంకటేష్ యాదవ్, నల్గొండ జిల్లా పార్లమెంట్ మాజీ కన్వీనర్ కేతావత్ లాలు నాయక్ లతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని నమ్మే సిద్ధాంతం, నిజమైన దేశభక్తి ఉన్న పార్టీ బిజెపినే అని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న సబ్కాసాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యాదవ్, యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లిగంటి గోపి, సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, గంట శ్రీను, చందు నాయక్, వశ్య నాయక్, గణేష్, భరత్, జనార్ధన్, దేవేందర్, యశ్వంత్, రమేష్ నాయక్, చందు, ఉదయ్, నాగ, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# "తొలగిన అక్రమ ఆన్‌లైన్ డేటా

## కానీ అసలు సూత్రధారులు బయటికి వచ్చేనా?"

- గార్లచెరువు భూకుంభకోణం 447 సర్వే నంబర్ అక్రమ పాస్‌బుక్కులు రద్దు
- అధికారులకు నోటీసులు చర్యలు తీసుకుంటారా? లేక సరిపెడతారా?
- క్షేత్రస్థాయిలో కదిలిన రెవెన్యూ యంత్రాంగం




మాదుగులపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి): నల్గొండ జిల్లా మాదుగులపల్లి మండలం చెరువు పల్లి గ్రామ పరిధిలోని గార్లచెరువు శిఖం భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ముఖ్యంగా సర్వే నంబర్ 447లో జరిగిన అక్రమాలపై వరుస కథనాలు వెలువడటంతో ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్లను గుర్తించి, సదరు పాస్‌బుక్కులను ఆన్‌లైన్ డేటా నుండి డిలీట్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం చెరువుపల్లి పరిధిలోని గార్లచెరువుకు చెందిన 447 సర్వే నంబర్ భూములను కొందరు అక్రమార్కులు అధికారుల అండదండలతో పట్టా భూములుగా మార్చుకొని రిజిస్ట్రేషన్లు చేయించు కున్నారనే విషయంపై పత్రికల్లో వార్తలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం చేయడంలో జరిగిన లోపాయికారి ఒప్పందాలను ఈ కథనాలు బట్టబయలు చేశాయి. దీనిపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు ప్రాథమిక విచారణ జరిపించగా, అక్రమాలు జరిగినట్లు తేలింది. దీంతో తక్షణ చర్యగా ఆ అక్రమ పాస్‌బుక్కులను రద్దు చేసినట్లు తెలుస్తోంది.

**నోటీసులకే పరిమితమా?**

అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరించిన సంబంధిత అధికారులకు ఉన్నతాధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే, ఇంత పెద్ద కుంభకోణం వెనుక ఉన్న బాధ్యులపై కేవలం నోటీసులతోనే విచారణ ముగిస్తారా? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన అధికారులే అక్రమాలకు బాటలు వేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన వారిపై కేవలం శాఖాపరమైన నోటీసులతో సరిపెట్టకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే, కఠినంగా శిక్షించినప్పుడే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కావని ప్రజలు కోరుతున్నారు. ఈ ఉదంతంపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెరువుపల్లి గ్రామస్తులు కోరుకుంటున్నారు.




## బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మద్దిరాల ఏప్రిల్ 6 (జనంసాక్షి) మద్దిరాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంగూరి రమేష్ మండల కన్వీనర్ వల్లపు అశోక్ జెండా ఆవిష్కరణ చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సామాన్య ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సందసాని శ్రీహరి, విక్రమ్,వాసుదేవ్, శేఖర్, మహేష్,యాకయ్య, మల్లయ్య, రమేష్,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




కోదాడ,( జనం సాక్షి): కోదాడ పట్టణంలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. 2026-27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా నియోజకవర్గం వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతో కొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఇటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ, నాయకులు, మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వలిగొండ, ఏప్రిల్ 5 (జనంసాక్షి): మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ నెంబర్స్ 225,226 అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి, ఏర్పుల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్ , పార్టీ నాయకులు గుర్రం కుమారస్వామి, ఎర్రగోని శ్రీనివాస్ యాదవ్, కాసోజు నాగరాజా చారి, నాగవెల్లి చిన్న సత్యనారాయణ గౌడ్, కంది బాల్ రెడ్డి ,నాగవెల్లి సందీప్ గౌడ్, మండలోజు రాంప్రసాద్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు.

## మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

రామన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి): మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ఆవుల స్వామి, చల్లమల్ల జగన్నాధం లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మృతుల ఇళ్లకు వెళ్లి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల భగవంతం, వార్డు మెంబర్ చినపాక రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు ఆవుల నరేందర్, చిప్పలపల్లి రవీందర్,జెట్టి శివప్రసాద్, నోముల. శంకర్,ఆవుల. లక్ష్మి నారాయణ, జెట్టి యాదయ్య, చల్లమల్ల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి రెడ్డితో కలిసి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మది సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ ఆలోచన మేరకు ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. అందుకోసం సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మరలా మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటి శేఖర్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీదండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్, వెక్కంటి వెంకట్ రెడ్డి, కసుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, కసుకు రేణుక, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మందాడి వెంకట్ రెడ్డి, నిర్వాహకులు రమణ, ఉప్పమ్మ, సునంద,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



కనగల్లు, ఏప్రిల్ 6 (జనంసాక్షి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పిండి పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా పరిపాలన చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం పల్లె పల్లెకు చేరడంతో పాటు ప్రతి పేదవాడు అందేలా చొరవ చూపుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులకరం బిక్షం, జిల్లా చేనేత కన్వీనర్ కనకయ్య మండల అధ్యక్షుడు బిక్షం, మండల ప్రధాన కార్యదర్శులు పంతంగి సైదులు గౌడ్, నీలకంఠం వెంకన్న దాసరి వెంకన్న, నవీన్ తదితరులున్నారు.



# దేశాభివృద్ధికి బీజేపీనే శ్రీరామరక్ష

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**కోదాడ టౌన్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్యలు హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలనలోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.మోడీ పాలన లో భారతదేశం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని దేశానికి బిజెపి పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు. బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, రాధాకృష్ణ, కటగోజు నాగేంద్ర చారి, మండల సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు పూర్ణయ్య, మండల కోశాధికారి బైతు శ్రీరాం మూర్తి, గుండెపంగు సైదులు, బూత్ అధ్యక్షులు మల్లయ్య, బంగారయ్య, శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెనుబల్లి, ఏప్రిల్ 6(జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ 47 ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పెనుబల్లిలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ రెడ్డి, పేర్ల మహేష్, చెక్కిలాల మంగేశ్వరరావు, కాటిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కనగల్లు, ఏప్రిల్ 6 (జనంసాక్షి)**





కనగల్ ప్రాథమిక వ్యవసాయ సొసైటీ ఆధ్వర్యంలో తురకపల్లి, గ్రామంలో సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశం, బొమ్మ పెల్లి, గ్రామాలలో సర్పంచ్ కొండా రవళి అంజయ్య లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నళిని మాట్లాడుతూ రైతులు తేమలేని, నాణ్యతతో కూడిన ధాన్యమును కేంద్రము వద్దకు తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచన చేశారు. ఆయా కార్యక్రమాలు ఆ గ్రామ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రానికి కూలర్ బహూకరణ

**నేరేడుచర్ల (జనంసాక్షి ) :**

మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డ్ లో గల అంగన్వాడీ కేంద్రానికి 14 వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి- నాగేశ్వర రావు.. చింతబండలోని అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకోసం ఈ వేసవి కాలంలోని ఎండ తాపానికి గురికాకుండా ఉండేందుకు 14 వ వార్డ్ కౌన్సిలర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల విజయలక్ష్మి- నాగేశ్వర రావు, కూతురు చైత్ర పుట్టిన రోజు సందర్భంగా కూలర్ బహూకరించి, పిల్లందరికీ ఆటబొమ్మలు ఇచ్చి,కేక్ కటింగ్ చేయించి,పిల్లందరికీ బిర్యాని అందింజేశారు. జనసేన పార్టీ తొలి కౌన్సిలర్ గా విజయాన్నీ అందించిన ఈ వార్డ్ ప్రజలకి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలియజేశారు.ఈ అంగన్వాడీ కేంద్రంకి ఎల్లపుడు అందుబాటులో ఉంటానని చిన్నపిల్లలకి, బాలింతలకి , గర్భిణి స్త్రీ లకి పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు, కొమ్మరాజు శ్రీను,తమ్మన బోయిన సైదులు,అంగన్వాడీ సూపర్వైజర్ నక్కా రాజ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్ గుడి పాటి జయమ్మ, ఆశ వర్కర్ బిపాషా, ఆర్పీ చంద్రకళ,మరియు విద్యార్థులు, బాలింతలు, గర్భిణి స్త్రీ లు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**రామన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మాంద్ర మల్లేష్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి జడ్.పి.హెచ్.ఎస్ సిరిపురం 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. మల్లేష్ ఇద్దరు కుమార్తెల పేరుపై చెరి రూ.50,000 చొప్పున మొత్తం రూ.1,00,000ను ఫిక్స్ డిపాజిట్ రూపంలో అందించారు.కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆ ఇద్దరు ఆడపిల్లలకు "మేమున్నాం" అంటూ ముందుకు వచ్చి సహాయం చేయడం ఆదర్శనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1996?97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సేవలను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మొగిలి శ్రీనివాస్, సిల్వేరు ఉపేందర్, బెల్లంకొండ నగేష్, సంగిశెట్టి భాస్కర్, కంకల మల్లేష్, సంగిశెట్టి రమేష్, బెల్లంకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో పశువైద్య శిబిరం

# 52 పశువులకు వైద్య సేవలు

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 06 ( జనంసాక్షి ):**



మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు గోపాలమిత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు శిబిరంలో భాగంగా 52 గేదెలకు పరీక్షలు నిర్వహించి వ్యాధి నివారణ చర్యలు చేపట్టారు అలాగే 30 దూడలకు నట్టల నివారణ మందులు తాగించి, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్, శోభన్ రెడ్డి, జె వి ఓ శ్రీలత, సిబ్బంది జయమ్మ రైతుల్లో మల్లారెడ్డి, ఆవుల బుచ్చయ్య, కొండయ్య, లింగయ్య, కట్టా సిద్ధార్థ రెడ్డి, బొబ్బలి సైదులు, వ్యాక్సినేటర్లు వినోద్, రాకేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ నాయకత్వంలో భారత దేశం వేగంగా అభివృద్ధి

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**

భారతీయ జనత పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ,మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పట్టణ,మండల అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి, చింతకుంట్ల. రాజేష్ రెడ్డి , మాట్లాడుతు మోడీ నాయకత్వంలో, భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నది,అని ప్రస్తుతం అమెరికా,ఇజ్రాయల్,ఇరాన్ యుద్ధంలో ప్రపంచం ఇందనం,గ్యాస్,ఇతర నిత్యావసర వస్తువుల విషయంలో సంక్షోభం ఎదుర్కొంటున్నది అని కానీ మోడీ నాయకత్వంలో భారత దేశం ఎలాంటి సంక్షోభం లేకుండా ప్రశాంతంగా ఉన్నది అని పేర్కొనారు.రాబోయే 5 రాష్టాల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.2028–29 లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల.నరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది.సత్యనారాయణ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య.జిల్లా నాయకులు ఆకుల జగతయ్య,సీనియర్ నాయకులు ఉరిమల్ల.రామూర్తి,కాంపెల్లి.నారాయణ రెడ్డి, కొప్పు. లక్ష్మీనారాయణ,నందిపాటి హిందూజా, బస్సా.విమల, కృష్ణవేణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూరు ఏప్రిల్ 6 (జనంసాక్షి)**

చండూరు మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర, స్థానిక మెయిన్ సెంటర్ లో మరియు లకినేనిగూడం లో పార్టీ జెండాలను బూత్ అధ్యక్షుల చేతుల మీదుగా ఎగురవేశారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ జీ ఆశయసాధన కోసం వాజపేయ్ అద్వానీ ల స్ఫూర్తి తో మోదీ జీ నాయకత్వంలో పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా బిజెపి పనిచేస్తుందని, రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఇలా అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను అమలుచేయడంలో విఫలమైన ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని ప్రజాక్షేత్రంలోనే ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, తడకమళ్ళ శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, పేర్ల గణేష్, సామ వెంకట్ రెడ్డి, మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, బొబ్బల శివకుమార్, గండు శ్రీకాంత్, తోకల రవీందర్, చెనగాని శేఖర్, కారింగు శంకరయ్య, పల్లెగోని చంద్రమౌళి, సంగెపు నరేష్, పగిళ్ళ చంద్రశేఖర్, గొల్లూరి వెంకన్న, గణేష్, కైలాసం, చొప్పరి సత్తయ్య, కారింగు రాజు, సామ సత్యనారాయణ, బలుసుల వెంకన్న, పెద్ద సంఖ్యలో మహిళలు, బిజెపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి ఉద్యమాలకు జార్జి రెడ్డి స్ఫూర్తి మార్గదర్శకం

### పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేత జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను వాడవాడలా నిర్వహించాలని పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ పిలుపునిచ్చారు. మండలంలోని దేశ్ ముఖి గ్రామంలోని గురుకుల పాఠశాలలో వర్ధంతి పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లలో ఉస్మానియా యూనివర్సిటీ లో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా జార్జి రెడ్డి పోరాడి విద్యార్థులను ఐక్యం చేశారని తెలిపారు. అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలిచి, పిడిఎస్‌ను స్థాపించి విద్యార్థి సమస్యలపై పోరాటాలు నడిపారని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి విద్యార్థులు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరుగంటి ముత్యాలు, పెద్దల మల్లేష్, ఎం.ముఖేష్, ఆర్.చరిత్ర, బి.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి



**నేరేడుచర్ల( జనంసాక్షి) :** పెంచికల్ దిన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసి ఇంచార్జ్ నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర ఏ గ్రేడ్ 2389/ సాధారణ రకం 2369 /పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ్య, సుంకర శ్రీరాం మూర్తి, కర్నాటి మురళి, అరిబండి ప్రసాద రావు ,మాజీ డైరెక్టర్లు అలవాల శ్రీధర్, కట్ట సుధాకర్, రైతులు వెంకటేశ్వర్ రావు, పోలగాని యల్లయ్య, ఏఈఓ సంధ్య సంఘ సీఈఓ గుండు వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి




**రామన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి గత లోపాలను సరిదిద్దుకొని రైతాంగానికి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నదని ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసి నిండిపోతున్నవని ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో గతంలో మాదిరిగా అకాల వర్షాల మూలంగా ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.వెంటనే కొనుగోలు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్వరగా కొనుగోలుచేస్తే రైతులకు ఉపయోగం జరుగుతుందని దీనికోసం అధికార యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. నెలల తరబడి ధాన్యం రాశులు మార్కెట్ కేంద్రాల్లో నిలువ ఉండడంతో రైతులకు పట్టాల కిరాయి ఎక్కువై ధాన్యం తడిసి రంగు మారుతుండడంతో రైస్ మిల్లు యజమాన్యం కోతలు విధించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని ఆర్థికంగా రైతు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని గన్నీ బ్యాగుల కొరతను నివారించాలని మార్కెట్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, లారీల కొరత లేకుండా చూడాలని అన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికల్లా రామన్నపేట ప్రాంత రైతులకు నీరు అందివ్వాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బోయిని ఆనంద్, మండల కార్యదర్శిగా గన్నెబోయిన విజయభాస్కర్, ఉపాధ్యక్షులుగా కందుల మల్లారెడ్డి,తాళ్లపల్లి జితేందర్ మండల కమిటీ సభ్యులుగా కొమ్ము అంజమ్మ,కరకంటి మల్లయ్య, బోల్ల వెంకన్న,దేవరపల్లి బిక్షం రెడ్డి,దాడి మల్లారెడ్డి, సిల్వర్ రాజు,తాడూరి కిష్టయ్య, కాకులారపు కల్పన, గంగాదేవి అంజయ్య, బండ జగన్మోహన్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

## మేళ్లచెరువు మండల కేంద్రంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేళ్లచెరువు (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు పిలుపుమేరకు మేళ్లచెరువు మండల బిజెపి అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు, బిజెపి జిల్లా నాయకులు జిల్లా జనార్ధన్ ,తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 46 సం. రాలు పూర్తిచేసుకుని విజయవంతంగా 47వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. బిజెపి 1980 ఏప్రిల్ 6న ఆ రోజున ఉన్నటువంటి నాయకులు అటల్ బీహార్ వాజ్పేయి అధ్యక్షతన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంగా, అంత్యోదయ స్ఫూర్తిగా, దేశమే ప్రథమము అనే లక్ష్యం తోటి ఈ పార్టీ స్థాపించబడిందని, ఇద్దరు ఎంపీలతో ప్రారంభమై నేడు దేశంలోని సుమారు 22 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా నేడు సుమారు 15 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచం లోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని తెలిపారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి గత 12 సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తుందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్అనే అభివృద్ధి మంత్రం తోటి దేశంలోని ప్రతి పల్లె, ప్రతి గడప అభివృద్ధి చెందే విధంగా అందరి సహకారంతోటి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పసుపులేటి రామారావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కీత శ్రీనివాస్, పార్టీ ఉపాధ్యక్షులు గంగినేని రామకృష్ణ ,పంగా గురుస్వామి, శ్రావణం సైదయ్య, చిట్టా నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లావూరు వెంకన్న తోట వీరయ్య కుక్కడపు సైదులు మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రామన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదు లపై నిర్మితమైన దీన్ దయాళ్ ఉపా ధ్యాయ సూచించిన విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు చేకూరాలన్న అంత్యోదయ స్ఫూర్తితో సబ్కా సాద్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదమే విధానంగా అటల్ బిహారీ వాజ్ పేయి,అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భరతమాత కీర్తి శిఖరాలను వ్యాప్తి చేసే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలకు, అభిమానులు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మదూరి ప్రభాకర్ రావు, కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, కూనూరు సుధాకర్, ఏలూరు రవి, యాదసు లక్ష్మణ్, గుండాల అంజయ్య,యాదాసు లక్ష్మణ్, వెంకటేష్, కృష్ణమాచారి, నడిగోటి సైదులు,శ్రీధర్ రెడ్డి, శుభకోటి కృష్ణమాచారి, నరేష్, అంబదాస్, బీరప్, బీరప్ప, బాలకృష్ణ, అజయ్,అంజయ్య, అరవింద్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరులో ఉచిత ఆరోగ్య శిబిరం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 6 (జనం సాక్షి):** ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా సోమవారం జూలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎయిమ్స్ బీబీనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మొత్తం 126 మంది రోగులను పరీక్షించారు. టిబి అనుమానిత లక్షణాలు గల 115 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించగా, 8 మందికి తెమడ (స్ఫుటం) పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య, ఉప సర్పంచ్ దాసరి నరసింహ, వార్డు సభ్యులు ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారిణి డా. శ్రీవాణి, చౌటుప్పల్ డివిజన్ టిబి సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి మండల టిబి నోడల్ అధికారి ఎంఏ బేగ్, ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది భవాని, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ

# 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మధిర, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :**
మధిర పట్టణంలో టౌన్ మశ్రీ రూరల్ అధ్యక్షులు శివరాజు సుమంత్ , గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానికంగా లడక బజారులో బఇ కాలనీ 17,18 ,11 ,12 వార్డ్ ఉన్నటువంటి పార్టీ దిమ్మె వద్ద జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ47 సంవత్సరాలు దేశం కోసం ధర్మం కోసం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తల కృషి నేటి బిజెపి అని భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు,ఒక సిద్ధాంతం, ఒక దేశభక్తి ఉద్యమం. అని అంత్యోదయ లక్ష్యంతో చివరి వ్యక్తికి న్యాయం చేయాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుంది అని అన్నారు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారు మూడుసార్లు అధికారం చేపట్టి వికసిత్ భారత లక్ష్యంగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా వారుఅందరికీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, రామిశెట్టి నాగేశ్వరరావు,కుంచం కృష్ణారావు జిల్లా నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, చిలువేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, అర్జున్ రావ, మండల్ నాయకులు పబ్బతి సురేష్ , పగడాల నాగేంద్రబాబు, చక్రవర్తుల వరద రాజన్ బొడ్డు మాధవ సాయి, దుగ్గిదేవర మణికంత, గడ్డం భవాని, బొడ్డు రామకృష్ణ, దార్ల ప్రభుదాసు,ఎట గౌజుద్దీన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సేవా శిఖరానికి 'దళితరత్న'

## కోటపాటి రుక్మారావుకు పురస్కారం

**ఖమ్మం, (జనంసాక్షి ) :**
అక్షరమే ఆయుధంగా, పేదరికంపై పోరునే శ్వాసగా మలచుకుని, అణగారిన వర్గాల ఆశల దీపమై వెలుగుతున్న కోటపాటి రుక్మారావు సామాజిక ప్రస్థానానికి రవీంద్రభారతి వేదికగా ఘన నీరాజనం లభించింది. ఏకంగా ఒకటిన్నర దశాబ్ద కాలంగా వసతిగృహ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతూ, దళిత విద్యా వికాసమే ధ్యేయంగా సాగుతున్న ఆయన నిరంతర సేవాయజ్ఞం, ప్రతిష్టాత్మకమైన "దళితరత్న" పురస్కారమై మెరిసింది. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం రాత్రి జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఉత్సవాల్లో అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, కార్యక్రమ నిర్వహణ బాధ్యుల చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేస్తున్న వేళ, ఆ ప్రాంగణమంతా కరతాళ ధ్వనులతో మార్మోగింది. సేవను అలంకారంగా కాక, ఒక పవిత్ర బాధ్యతగా భావించి, యువతలో విలువల విత్తనాలు నాటుతున్న రుక్మారావు కృషి అనన్యసామాన్యమైనదని ఆయన కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడే ఇలాంటి అరుదైన వ్యక్తులను గుర్తించి గౌరవించడం, నవ సమాజ నిర్మాణానికి దిక్సూచి వంటిదని అభివర్ణించారు.పురస్కారాన్ని స్వీకరించిన వేళ రుక్మారావు కళ్లలో మెరిసిన తృప్తి, వెలువడిన వినమ్రత అందరి హృదయాలను హత్తుకుంది. ఈ గౌరవం నా సేవకు ముగింపు కాదని, మరింత నిబద్ధతతో ముందుకు సాగడానికి లభించిన ఒక నూతన ఉత్తేజం అన్నారు. రుక్మారావు ఆయన మాటలు అంకితభావానికి నిలువుటద్దం పట్టాయి. నిర్వాహకులు సుదర్శన్ బాబు మాట్లాడుతూ 15 ఏళ్లుగా దళిత విద్యార్థులకు రుక్మారావు అందిస్తున్న సేవలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు. సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఆయన సేవలు మరువలేనిమన్నారు. ఈ వేడుకలో జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, సూపర్డెంట్ అలీముద్దీన్, బాలసాని రెడ్డి, ఏఎస్సిడిఓ మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల రాష్ట్ర బాధ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొని రుక్మారావును అభినందనల జల్లులో ముంచెత్తారు. పదిమందికి వెలుగునిచ్చే సేవకు కాలం అందించిన అక్షర నీరాజనం ఈ దళితరత్న పురస్కారమని కొనియాడారు.

# కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థి సంఘం కృషి మరువలేనిది

## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి

**మధిర, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :**
మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కృషి అభినందనీయమని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర డిగ్రీ కళాశాలకు ఎంతో చరిత్ర ఉన్నదన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సైన్స్ సెక్షన్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. అంతే కాకుండా కళాశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి పూర్వ విద్యార్థి సంఘం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లడంతో మధిర డిగ్రీ కళాశాలకి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కళాశాలకు సైన్స్ సెక్షన్లు నూతన భవనాలకు నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలుపుతూ పూర్వ విద్యార్థి




సంఘం ప్రత్యేక తీర్మానం చేసింది. అదేవిధంగా సైన్స్ విద్యార్థుల కోసం ప్రత్యేక ల్యాబ్లు ఏర్పాటు ఏర్పాటు కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసేందుకు నిర్ణయం తీసుకున్నారు. కళాశాలలో మెరిట్ విద్యార్థుల ప్రోత్సహించేందుకు అవార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సంఘాన్ని అధ్యాపక బృందం కోరారు. పూర్వ విద్యార్థి సంఘం బాధ్యులు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు మిరియాల అశోక్ బాబు భాగస్వామి ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ కోశాధికారి షేక్ జమీర్ కోశాధికారి బొగ్గుల మధుసూదన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఇందిర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత అధ్యాపకులు డాక్టర్ కే రామకృష్ణ, డాక్టర్ వేము నాగరాజు, వెంకటేష్, లక్ష్మి నారాయణ, శ్రీనివాసరావు, ఇమ్రాన్, జ్యోతి, హారిక, మాధురి పాల్గొన్నారు.

# సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక ఆధ్యాత్మిక సేవలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
గత 8 ఏళ్లుగా సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సదాచార్ ట్రస్ట్ కార్యాలయంలో సూర్యాపేట తాళ్లగడ్డకు చెందినబత్తుల వెంకన్న, వరలక్ష్మిల కనిష్ట కుమార్తె రేణుక వివాహం నిమిత్తము దాత మిరియాల శివకుమార్, కవిత దంపతుల సహకారంతో పుస్తె, మట్టెలు, ఈగ విజయలక్ష్మి,దయాకర్ గుప్త లు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హల్దిపూర్, వారణాసి, మఠాధితులు శ్రీవామనాశ్రమ మహా స్వామిజీ ఆశీస్సులతో హైదరాబాద్ కు చెందిన సదాచార్ ట్రస్ట్ అధ్యక్షులు జి.సాయి ఈశ్వర్ అధ్యక్షతన సదాచార్ ట్రస్ట్ ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిరుపేద వధువులకు దాతల సహకారంతో 99 మంది వధువులకు పుస్తె, మెట్టెలు,



నూతన వస్త్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సూర్యాపేట జిల్లాలోనే 73 మంది వధువు లకు దాతల సహకారంతో అందజేసినట్లు తెలిపారు.నూతనంగా సదాచార్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాలు, తండాలలో 108 శ్రీసీతారామ కళ్యాణాలు నిర్వహించుటకు సంకల్పం తీసుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిరియాల శివకుమార్, కవిత, ఈగ విజయలక్ష్మి, బచ్చు పురుషోత్తం, హనుమాళ్ళ పుష్ప, మొలుగురి పద్మ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ బలోపేతానికి కృషి

**ఖమ్మం, (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘటనా మహామంత్రి చంద్రశేఖర తివారి, రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు ఆధ్వర్యంలో పసుమర్తి సతీష్ పార్టీ కండువా ధరించారు. అనంతరం ఆయన వారి ఇరువురికి తన చేతుల మీదుగా చిరు సత్కారం






నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు ఖమ్మం నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సతీష్‌కు దిశానిర్దేశం చేశారు. దీనిపై స్పం దించిన పసుమర్తి సతీష్ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఖమ్మం నగరంలో పార్టీ విస్తరణ కు కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# మంత్రులు పోటీ పడి మరీ దోచుకుంటున్నారు

**❑ నందికొండలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆగ్రహం..**

**హాలియా, ఏప్రిల్ 6 జనంసాక్షి:** నందికొండ మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాలనలో అవినీతి విస్తరించిందని ఆరోపించారు. యథా రాజా ? తదా ప్రజా అన్నట్లుగా మంత్రులు పోటీపడి అక్రమాలకు పాల్పడుతుండగా, నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకుల అవినీతికి అదుపు లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితిని వెంటనే అడ్డుకోకపోతే ప్రజల్లో ఆగ్రహం పెరిగి అనుకోని పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని హెచ్చరించారు. నియోజకవర్గంలో గంజాయి, పేకాట, ఇసుక అక్రమ రవాణా, పందేల వంటి దందాలు విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో విఫలమైతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున ముందుకు వచ్చి అవినీతిని అడ్డుకుంటారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ హిరే కార్ రమేష్, ఏడవ వార్డు బాధ్యుడు సయ్యద్, తొమ్మిదవ వార్డు బాధ్యుడు బత్తుల శేఖర్ బాబు, పదవ వార్డు బాధ్యుడు కోడా విజయ్, రెండవ వార్డు బాధ్యుడు మహమ్మద్ గని, మాజీ ఉపాధ్యక్షుడు ఆదాసు విక్రమ్, పార్టీ నాయకులు అర్జున్ నాయక్, శివ, మహేష్ నాయక్, మన్సూర్, నజీర్, రవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.





## నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

**రామన్నపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** రామన్నపేట నియోజకవర్గం సాధించడమే ముఖ్య ఏజెండాగా చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా సోమవారం మండలంలోని ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్, ఉప సర్పంచ్ పోలిపాక జయసుధ, నిధాన్ పల్లి సర్పంచ్ నారపాక మాధవి యాదయ్య, ఉప సర్పంచ్ కొండా అండాలు, ఇతర వార్డు సభ్యులకు నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా సాధించుకొనుటకు మనకు వచ్చిన అవకాశాన్ని అందరం ఏకమై సాధించుకుందామని నియోజకవర్గం సాధించుటకు జరిగే వివిధ కార్యక్రమాలలో అందరం పాల్గొని విజయవంతం చేయాలని వివిధ నాయకులను కోరారు. తద్వారానే మన నియోజకవర్గ ఆకాంక్ష ప్రభుత్వాలకు, నాయకులకు అందరికీ అర్థమై మన ఆకాంక్ష నెరవేరే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు గర్దాస్ విక్రమ్, నారపాక మాధవి స్పందిస్తూ నియోజకవర్గ సాధన కోసం సమితి చేసే ప్రతి ఒక్క కార్యక్రమంలో మేము భాగస్వామ్యం అవుతూ మా వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్ల నరేందర్, గడ్డం యాదగిరి ,డాక్టర్ నకిరేకంటి అశోక్, ఎండి ఫజల్, జెట్టి శివప్రసాద్, నకిరెకంటి నరేష్, పెండెం రవీందర్,ఆవుల నరేందర ,ఎమ్. డి ఇమామ్ మీర్ ఖాజా అలీ తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతే ఆరోగ్యానికి పునాది

**మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు**

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 6 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీకి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు హాజరై ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యం అనేది కేవలం వ్యక్తిగత అంశం కాకుండా సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి కేవలం రోడ్లు, భవనాలు, లైట్లు నిర్మించడం ద్వారా సాధ్యం కాదని, ఆరోగ్యంగా ఉన్న ప్రజలే నిజమైన సంపద అని పేర్కొన్నారు. "కోటీ రూపాయలు ఉన్నా కొన ఊపిరిని కొనలేం" అనే నినాదంతో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్త పేరుకుపోవడం, కాలువలు మూసుకుపోవడం, కలుషిత నీటి వినియోగం వంటి సమస్యలు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత పెద్ద ఆసుపత్రులు, నైపుణ్యం కలిగిన వైద్యులు ఉన్నా శుభ్రత లేకపోతే ఆరోగ్యాన్ని కాపాడలేమని అన్నారు. "శుభ్రత లేని చోట ఆరోగ్యం ఉండదు" అని గట్టిగా పేర్కొంటూ, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ముఖ్య నాయకులు, వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇది కేవలం ర్యాలీ కాకుండా ఒక సామాజిక ఉద్యమమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




## ఘనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**○ఐదు గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**○రైతులకు మద్దతు ధర కల్పించడమే లక్ష్యం**

**మాడుగులపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి (ఎఐఖ) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు మండల పరిధిలోని గోరకొంట పాలెం, కోయలపాడు, ఆగమొత్కూర్, చిరుమర్తి, పాములపాడు గ్రామాలలో సమభావన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను సోమవారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పీడీ శేఖర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ సరోజ పావని,ఎంపీడీవో ఇంచార్జ్ సంగీత మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మధుసూదన్,జిల్లా కార్యదర్శి కొండ సావిత్రమ్మ, గ్రామాల సర్పంచులు పెద్ది కృపాకర్, పందిరి మారయ్య, అందెం రేణుక, కూరేండ్ల నాగమణి, కునుకుంట్ల అంజయ్యలు పాల్గొని రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు వీఓలు సోమయ్య, లలిత, రేణుక, పతనిని సైదులు, యాదమ్మ, కొండేటి మహేందర్ వివిధ గ్రామాల సీసీలు, సంఘాల ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. అనంతరం పిడి శేఖర్ రెడ్డి గోరకుంటపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వివో బిల్డింగ్ ని సందర్శించారు వారి సూచనలు సదర్ కాంట్రాక్టర్కు ప్రజా ప్రతినిధులకు సూచించారు.



## ఖమ్మం ప్రెస్ క్లబ్ పై విచారణ

**❑టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**❑తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి ఆదేశాలు**



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఆడిటింగ్ తో పాటు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ 2843) విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కు సోమవారం ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై జర్నలిస్టుల సమక్షంలో ఆడిటింగ్ చేపట్టాలని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికలు నిర్వహించాలని కోరటంతో తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి రిఫర్ చేశారు. దీనికి ముందు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్న నాయకులు, ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో కొన్ని యూనియన్లు ప్రెస్ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ నిర్వహణ పార దర్శకంగా ఉండకుండా జవాబుదారీతనం లేకుండా ఇష్టానుసారంగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వారి వివరాలు, ఆదాయం, ఖర్చు లు, వాటికి సంబంధించిన రశీదులు చూప కుండా మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ వార్షిక బడ్జెట్ పేరుతో విడుదల చేస్తున్న గణాంకాలలో పారదర్శకత లోపిస్తోందని అన్నారు. తప్పుడు లెక్కలతో ప్రెస్ క్లబ్ ప్రతిష్టను దిగదార్చుతున్నారని చెప్పారు. క్లబ్ కు సంబంధించిన నియమ నిబంధనలు ఏవీ ఖమ్మం ప్రెస్ క్లబ్ విషయంలో అమలు కావడం లేదని అన్నారు. 300 మందికి పైగా జర్నలిస్టులకు చెందిన ఖమ్మం ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై చాలా కాలంగా కొందరు అనధికారిక పెత్తనం చేస్తూ...అవకతవకలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకునేంత వరకు టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జిల్లా నాయకులు కూరాకుల గోపీ, నలుబోల మధుశ్రీ, షేక్ జానీపాష, దగ్గుబాటి మాధవరావు, గణేష్, ఫయాజ్, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, గోపీ, కె. కిరణ్, యాకూబ్ పాష, పాష, యూసుప్, ఉపేందర్, ప్రసాద్, షకీల్, సతీష్, పవన్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.